## క్లుప్తంగా

### ఘనంగా నర్స్ డే



నర్సులను సన్మానిస్తున్న సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని కార్నర్ స్టోన్ ఇంటర్ నేషనల్ స్కూల్‌లో నర్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా ఆస్పత్రి మెడికల్ నర్సింగ్ సూపరిండెంట్ భాగ్యమ్మ, హెడ్‌నర్స్ షాహిన్‌ఖాన్ తో పాటు 30మంది నర్సులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఆవేజ్‌బాబా పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌లో చేరిక



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన 13 కుటుంబాల బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం అందరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, నూకపంగ సాగర్, సైదులు, శ్రీను, లక్ష్మణ్, ఉదయ్ పాల్గొన్నారు.

### స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

నార్కట్‌పల్లి: ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సీఐ నాగరాజు కోరారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. నార్కట్‌పల్లి మండలంలో 59 పోలింగ్ కేంద్రాలు, 5 రూట్‌లు, 35 పోలింగ్ లోకేషన్‌లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గొడవలు జరుగకుండా ఒక డీఎస్‌పీ, ఇద్దరు సీఐలు, ఆరుగురు ఎస్‌ఐలు, ఇద్దరు ఏఎస్ ఐలు, 135 మంది పోలీస్ సిబ్బంది, ఇతర సిబ్బంది 60 మంది పర్యవేక్షణ చేస్తారని వివరించారు.

### ఆదిశంకరాచార్యుల జయంతి



పూజలు చేస్తున్న పురోహితులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదిశంకరాచార్య స్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేషంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బ్రహ్మణోత్తముల చేత ఆదిశంకరాచార్య స్వామి వారి పూజ, భజన కార్యక్రమం విశేషంగా నిర్వహించారు. ఆదిశంకరాచార్య ఆరుద్ర నక్షత్రం అన్ని ఆకారాలు కలిసి రావటం చాలా విశేషమైనటువంటి రోజన్నారు. జన్మ నక్షత్రమైనటువంటి అర్ధ నక్షత్రం రోజు ఆదిశంకరాచార్య విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించటం విశేష పుణ్యఫలమన్నారు. ఇటువంటి రోజున గురువులను సత్పురుషులను దర్శించుకోవడం వల్ల ఎన్నో పాపాల నుంచి విముక్తులై పుణ్యలోకాలు సిద్ధిస్తాయని బ్రహ్మణులు తెలియజేశారు. పూజా కార్యక్రమాలు రాయప్రోలు భద్రయ్య శర్మ, శ్రీ రామయ్య శర్మ, ఉదయ వెంకట శివ నాగదత్త హనుమ సత్య జయసాయి శర్మ పాల్గొన్నారు.

### ఓటర్లలో చైతన్యం కలిగించాలి



మాట్లాడుతున్న కేశవులు

రామగిరి (నల్లగొండ): ఓటర్లలో చైతన్యం కలిగించి ప్రతిఒక్కరూ ఓటు వేసేలా చూడాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డా.బొమ్మరబోయిన కేశవులు అన్నారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నల్లగొండ పట్టణంలోని పీఆర్‌టీయూ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించి దేశాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కోట్ల రామలింగం, మధు, ఎస్‌డీ లుక్మాన్ అలీ, వేముల సైదులు, మెట్టు మధు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

మిర్యాలగూడ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మిర్యాలగూడలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు, సిబ్బంది 264 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సామగ్రితో ఆదివారం మధ్యాహ్నం తరలివెళ్లారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రానికి ఉదయం నుంచే ఎన్నికల పీఓలు, ఏపీఓలు వచ్చారు. సుమారు 1250 మంది ఎన్నికల సిబ్బంది ఆర్‌ఓ శ్రీనివాస్‌రావుకు జాయినింగ్ రిపోర్ట్ అందజేశారు. అనంతరం పోలింగ్ కేంద్రాల పీఓలు, ఏపీఓలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, ఇతర ఎన్నికల సామగ్రిని అందజేశారు. సామాగ్రి తీసుకెళ్తున్న బస్సును ఆర్డీఓ శ్రీనివాస్‌రావు, ఏఎస్పీ పి.రమేష్, డీఎస్పీ కె.రాజశేఖర్‌రాజులు జెండా ఊపి పంపించారు. ఆయన వెంట తహసీల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్, శ్రీనివాస్‌శర్మ, ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యామ్, జమాల్, ఖాదర్‌లు ఉన్నారు.

**నాగార్జునసాగర్ నియోజకవర్గంలో..**

హాలియా : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సాగర్ నియోజకవర్గంలో సోమవారం జరగనున్న లోక్‌సభ పోలింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఏఆర్‌ఓ శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం హాలియాలోని ఐటీఐ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రిని ఆయన పరిశీలించారు. సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా 2,36174 మంది ఓటర్లు ఉండగా వారిలో పురుషులు 1,15,710 మంది కాగా స్త్రీలు 1,20,464 మంది ఉన్నారన్నారు. నియోజకవర్గంలో మొత్తం 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు, 306 పోలింగ్ కేంద్రాలను 34 సెక్టార్లుగా విభజించి 1400 మంది పోలింగ్ సిబ్బందితో పాటు పోలీస్ బలగాలను నియమించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 46 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా గుర్తించి 41 మంది మైక్రో అబ్జర్వేషన్లను నియమించామన్నారు. ప్రశాంతమైన వాతావరణలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు.

**దేవరకొండ నియోజకవర్గంలో..**

దేవరకొండ : దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ ఏర్పాట్లు అధికారులు పూర్తి చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 2,62,480 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినయోగించుకోనున్నారు. ఇందుకు గాను నియోజకవర్గ పరిధిలో మొత్తం 328పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు సిద్ధం చేశారు. దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈవీఎంలకు సంబంధించి స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేశారు. డీఆర్‌సీ కేంద్రం వద్ద 32కౌంటర్లను ఏర్పాటు చేసి అందుకు గాను ఇన్‌చార్జ్‌లను నియమించారు. నియోజకవర్గ పరిధిలో మొత్తం 32 రూట్లకు గాను దాదాపు 1500మంది పీఓ,ఏపీఓ, ఓపీఓలు ఎన్నికల విధులు నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు తెలిపారు. కాగా ఉదయం 5:30గంటల నుండి గంటన్నర పాటు మాక్ పోలింగ్, ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ నేపధ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఇప్పటికే అన్ని చర్యలు చేపట్టినట్లు దేవరకొండ డీఎస్పీ గిరిబాబు తెలిపారు.ఇందుకు గాను పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలో నలుగురు డీఎస్పీలు, 10మంది సీఐలు,20మంది ఎస్‌లతో పాటు 650మంది పోలీసులు ఎన్నికల బందోబస్తు విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల నేపధ్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 45 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



హాలియా : డీఆర్‌సీ వద్ద పోలింగ్ సామగ్రిని తీసుకుంటున్న సిబ్బంది



మిర్యాలగూడ : పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తీసుకెళ్తున్న సిబ్బంది



దేవరకొండ : డీఆర్‌సీ సెంటర్‌లో పోలింగ్ సామగ్రి సరిచూసుకుంటున్న సిబ్బంది



హాలియా : సామగ్రితో పోలింగ్‌బూత్‌లకు తరలివెళ్తున్న సిబ్బంది



హాలియా : పోలింగ్ బందోబస్తుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్న పోలీసులు



దేవరకొండ : ఈవీఎం, వీవీప్యాట్‌లతో బూత్‌లకు వెళ్తున్న సిబ్బంది



దేవరకొండ : పోలింగ్ కేంద్రాలకు బస్సులో తరలివెళ్తున్న సిబ్బంది



మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాస్‌రావు

### 14న వేలంపాట

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఈ నెల 19 నుంచి 21వ తేదీ వరకు జరగబోయే శ్రీ లింగమంతుల స్వామి జాతర సందర్భంగా ఈ నెల 14వ తేదీన కొబ్బరికాయలు, పూజా సామగ్రి విక్రయించడం, తలనీలాలు సేకరించేందుకు బహిరంగ వేల నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచినవారు 14న ఉదయం 10.30 గంటలకు నెల్లిబండ గుట్టమీద ఉన్న దేవస్థానం వద్దకు హాజరు కావాలని కోరారు.

### సతీష్‌కు నివాళి

నల్లగొండ: పట్టణ పరిధిలోని పానగల్‌లో ఆలకుంట్ల సతీష్ గుండెపోటుతో మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఆలకుంట్ల మోహన్‌బాబు, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన యాదయ్యగౌడ్, నాగరాజు ఉన్నారు.

### హుజూర్‌నగర్‌లో భారీ వర్షం



హుజూర్‌నగర్‌లో కురుస్తున్న వర్షం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉరుములు, మెరుపులతో ఈదురు గాలులు వీచాయి. దీనికి తోడు గాలి దుమారం చెలరేగడంతో వీధులు, వాకిళ్ల చెత్తతో నిండిపోయాయి. దాదాపు గంట పాటు ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా ఇన్నాళ్లు ఎండలకు అల్లాడిన ప్రజలు ఈదురు గాలులకు తోడు వర్షం కురిసి వాతావరణం ఒక్కసారిగా చల్లబడటంతో ఒకింత సేదదీరారు. ఈదురు గాలులు బలంగా వీచడంతో ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేశారు. వర్షం వెలిసిన అనంతరం విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న సామగ్రి



మాడుగులపల్లి : కొత్తగూడెంలో ఆదర్శ పోలింగ్ కేంద్రానికి సామగ్రితో చేరుకున్న సిబ్బంది

మాడుగులపల్లి : మండలంలో సోమవారం నిర్వహించనున్న నల్లగొండ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. మండల పరిధిలోని సాగర్ నియోజకవర్గంలో 12 పోలింగ్ కేంద్రాల్లో 7,745 మంది ఓటర్లు, మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 20 పోలింగ్ కేంద్రాల్లో 15,112 మంది, నల్లగొండ నియోజకవర్గ పరిధిలోని 9 పోలింగ్ కేంద్రాలల్లో 7,378 మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల నిర్వహణకు మండల వ్యాప్తంగా 41పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.

**అడవిదేవులపల్లి** : అడవిదేవులపల్లి మండలంలో 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఆదివారం అన్ని పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రితో పాటు సిబ్బంది చేరుకున్నారు.ఆయా కేంద్రాల్లో అన్ని వసతులను అధికారులు కల్పించారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తో పాటు పోలీస్ బందోబస్త్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్‌ఐ హరిబాబు తెలిపారు.

**డిండి** : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలో ఏర్పాటు చేసిన 52 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రితోపాటు సిబ్బంది ఆదివారం సాయంత్రం చేరుకున్నారని ఏఈఆర్‌ఓ ఎన్.తిరుపతయ్య తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో సోమవారం ఓటు వినియోగించుకునే ఓటర్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎలాంటి అవంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సరిపడా పోలీసులు అందుబాటులో ఉన్నారని తెలిపారు.

**త్రిపురారం** : మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీలోని ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు ఆదివారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 48 పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. మండలంలో 36 261 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. మండలంలో గుర్తించిన సమస్యాత్మక గ్రామాలపై పోలీస్ సిబ్బంది ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.

**కొండమల్లేపల్లి** : మండలంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఎన్నికల సామగ్రితో ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు సౌకర్యాలు కల్పించినట్లు ఎంపీడీఓ రాంరెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 8 పోలింగ్ కేంద్రాలతో పాటు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కార్యదర్శి వీరబాబు, రాంరెడ్డి, సతీష్, ప్రవీణ్, లక్ష్మణ్ ఉన్నారు.

**చింతపల్లి** : మండలంలో పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మండలంలో మొత్తం 57 పోలింగ్ బూత్‌లలో మొత్తం 43774 మంది ఓటర్లు ఉండగా పురుషులు 21806, మహిళా ఓటర్లు 21,966 మంది కాగా ఇద్దరు ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. పోలింగ్‌బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నట్లు ఎస్‌ఐ యాదయ్య తెలిపారు.



అడవిదేవులపల్లి : పోలింగ్ కేంద్రానికి చేరిన ఎన్నికల సిబ్బంది, సామగ్రి



చింతపల్లి : గొడుకొండ్ల పోలింగ్ బూత్ వద్ద ఈవీఎం, వీవీప్యాట్లతో సిబ్బంది



త్రిపురారంలో ఎంతజీ కార్యాలయంలో పోలింగ్ బూత్‌కు చేరుకున్న సిబ్బంది



డిండి : పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు చేస్తున్న సిబ్బంది

## రవీంద్రకుమార్‌కు ఎమ్మెల్యే పరామర్శ

దేవరకొండ : దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ తండ్రి కనీలాల్ శనివారం అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో మృతిచెందారు. ఆదివారం దేవరకొండ మండల పరిధిలోని ఆయన స్వగ్రామమైన రత్యతండాలో కనీలాల్ అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియలకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో పాటు వివిధ పార్టీల నాయకులు హాజరై కనీలాల్ మృతదేహంపై పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, కంబాలపల్లి ఆనంద్, సిరాజ్‌ఖాన్, జాల నరసింహారెడ్డి, నల్లగాసు జాన్ యాదవ్, శిరందాసు కృష్ణయ్య, ఆలంపల్లి నర్సింహ, కృష్ణయ్య, దేవేందర్ నాయక్, బుచ్చిరెడ్డి, భగత్, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



కనీలాల్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

# సమాజంలో తల్లి ప్రేమ వెలకట్టలేనిది



దేవరకొండ : వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేస్తున్న ఎస్‌వీటీ, తదితరులు



మిర్యాలగూడ టౌన్ : మహిళలను సన్మానిస్తున్న పతంజలి యోగా సభ్యులు

హాలియా : సమాజంలో తల్లి ప్రేమ వెలకట్టలేనిదని స్థానిక యశోద మల్టీస్పెషాల్టీ ఆస్పత్రి డాక్టర్ హర్షితరెడ్డి అన్నారు. ఆదివారం హాలియా పట్టణంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షితరెడ్డి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి మాట్లాడారు. తల్లి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో జ్యోతి, మంగమ్మ, లక్ష్మి, రేణుక, పద్మజ, అనూష పాల్గొన్నారు.

**దేవరకొండ** : వాసవి, వాసవి వనితా క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డేను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో క్లబ్ సభ్యులు తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తల్లిదండ్రులను మించిన దైవం లేదని వారిని కంటికిరెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలను నిర్వహించాలని క్లబ్ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో తొనుకునూరి విజయ, మంచుకంటి పద్మ, కుంచకూరి శిరీష, నీలా భిక్షమయ్య, ఆంజనేయులు ,నీలా సంజీవ్‌కుమార్, పద్మ, లకుమారపు మల్లయ్య పాల్గొన్నారు.

**మహిళలకు సన్మానం..**

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని మేరెడ్డి రామచంద్రారెడ్డి స్మారక గ్రంథాలయంలో ఆదివారం మాతృదినోత్సవం సందర్భంగా మహిళలను పతాంజలి యోగా సంస్థ సభ్యులు సన్మానించారు. సంస్థ నిర్వాహకులు పోలిశెట్టి లక్ష్మయ్య ఆధ్వర్యంలో వద్ధాశ్రమంలోని మహిళలతో పాటు మరికొంత మందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యోగ సభ్యులు రాచయ్య, సూర్యరావు, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్, శంకర్‌నాయక్, వరలక్ష్మి, శ్వేత, నళిని, రాజేశ్వరీ, సరస్వతి, ఉమ, రామారావు తదితరులున్నారు. అలాగే పట్టణంలోని బాపూజీనగర్‌లో గల దుబ్బతండలో గల విశ్వాస పరిచర్య ప్రార్థన మందిరంలో ఆదివారం మాతృదినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మాతృదినోత్సవ కేక్‌ను కట్ చేశారు. అనంతరం పాస్టర్ రమాబాయికి మహిళలు కేక్‌ను తినిపించి ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ధీరావత్ హన్యానాయక్, సుధారాణి, శ్రీనివాస్, జానకిరాం, మంగ, రాములయ్య, కోటమ్మ తదితరులున్నారు.

**డీఎస్‌ఏ ఆధ్వర్యంలో మదర్స్ డే**

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ (డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ మాట్లాడారు. ప్రపంచంలో అమ్మ ప్రేమ వెలకట్ట లేనిదన్నారు. వృద్ధాశ్రమంలో ఉన్న మహిళలు అనాథలు కాదని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిదండ్రులను గౌరవించి వారిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కృష్ణకిషోర్, రాపోలు నిరంజన్, భాస్కర్ రెడ్డి, తాళ్ల సురేష్, భాస్కర్, సందీప్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : దుబ్బతండాలో పాస్టర్ రమాబాయిని సన్మానిస్తున్న మహిళలు



మిర్యాలగూడ : మదర్స్ డే సందర్భంగా తల్లిదండ్రులకు పాదపూజ



హాలియా : కేక్ కట్ చేస్తున్న డాక్టర్ హర్షితరెడ్డి, తదితరులు

### విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

చిట్యాల: పదో తరగతి వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన చిట్యాల పట్టణంలోని ముదిరాజ్ కుల విద్యార్థులకు ఆదివారం చిట్యాలలో జరిగిన కార్యక్రమంలో పాండవ ముదిరాజ్(మత్స్యకార్మిక) సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేయడంతోపాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గొడుగు పూజ, ఈదు యమున, పల్లెమోని తరుణ్యనందన్, ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి జోగు యశ్వంత్‌లకు ఒక్కొక్కరికి వేయి నూట పదహారు రూపాయల నగదును సంఘం ప్రతినిధులు అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గొడుగు యాదగిరి, పల్లెమోని నర్సింహ, జగన్ పాల్గొన్నారు.



ప్రోత్సాహకాలను అందజేస్తున్న ముదిరాజ్ సంఘం ప్రతినిధులు

## పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు ఎస్పీ రమేష్

మిర్యాలగూడ : నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం పరిధిలో సుమారు 400 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ఎన్నికల్లో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు జిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ పి.రమేష్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో డీఆర్‌సీలో విధులకు వెళ్లే పోలీసు అధికారులు, సిబ్బంది సమావేశంలో మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాలకు 8 మంది సీఐలు, 18 మంది ఎస్‌ఐలు, మిగిలిన ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, 60 మంది అరుణాచల్‌ప్రదేశ్‌కు చెందిన ఐఆర్బీటీ, 30 మంది ఐటీబీపీ, 25సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో సాయుధ దళాలతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతించొద్దని, 144 సెక్షన్ నిసేధాజ్ఞాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. కేంద్రం నుంచి ప్రజలు వంద మీటర్ల ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు, వన్, టూ టౌన్ సీఐలు జి.సుధాకర్, పి.నాగార్జున, వీరబాబు, ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.